# బండ కోసం మండుటెండలో గంటల తరబడి..



గ్యాస్ కొరత లేదని ప్రభుత్వాలు చెబుతున్నా వినియోగదారులకు కష్టాలు తప్పడం లేదు. సిలిండర్ కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు పడాల్సి వస్తోంది. మండల పరిధిలోని పలు గ్రామాలకు గత కొద్ది రోజులుగా సరిపడా స్టాకు లేక గ్యాస్ సరఫరా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో పెద్దేముల్‌లోని శ్రీ సంతోషి ఇండేన్ గ్యాస్ కార్యాలయం వద్ద వినియోగదారులు పెద్దఎత్తున బారులు తీరారు. ఎండ మండిపోతున్నా..క్యూలైన్లో గంటల తరబడి నిరీక్షించారు. ఏజెన్సీ నిర్వాహులు కనీసం టెంట్, తాగునీరు వంటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయలేదు. డెలివరి వాహనాలు గ్రామాలకు రాక పోవడంతో తమకు ఈ కష్టాలు ఎదురవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైన సామాన్యుల ఇబ్బందులను తీర్చేవిధంగా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

**- ప్రభాతవార్త, పెద్దేముల్**

## దళితులను ఆలయంలోకి రానివ్వలేదని ఫిర్యాదు

**శామీర్‌పేట, మార్చి 27, ప్రభాతవార్త:** అద్రాస్‌పల్లిలోని హనుమాన్ ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణోత్సవానికి గ్రామానికి చెందిన కొందరు అడ్డుకుని ఎస్సీలను ఆలయంలోకి రానివ్వలేదని శామీర్‌పేట పోలీసులకు ఆ గ్రామానికి చెందిన దళితుడు గ్యార దురేశ్ ఫిర్యాదు చేశారు. తనతో పాటు మరి కొందరం కల్యాణోత్సవానికి వెళ్లగా కొందరు ఆలయంలోపలికి రావద్దని, మా పక్కన కూర్చోవద్దని, టెంకాయలు కూడ కొట్టవద్దని కొందరు కులం పేరుతో దూషించారని పేర్కొన్నారు. విచారణ జరిపి సంబంధితులపై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు దారులు పేర్కొన్నారు. శామీర్‌పేట పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పత్రం ద్వారా దళిత బాధితుడు గ్యార దుర్గేశ్ తెలియజేశారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# అంతా.. రామమయం






తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ వేడుకలలో సతీసమేతంగా పాల్గొన్న కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

నర్సాపూర్ పరిధిలోని అమ్మపల్లి దేవాలయంలో పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**అట్టహాసంగా శ్రీరామనవమి వేడుకలు - మండపాలు, ఆలయాలకు నవమి శోభ**

**భారీగా తరలివచ్చిన భక్తజనం - కన్నుల పండువగా జగదభిరాముడి కల్యాణం**

ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలో శుక్రవారం ఉదయం నుంచి రామనామంతో మార్మోగింది. ప్రధాన ఆలయాలు నవమిశోభతో అలరారాయి. గల్లీ గల్లీలో ప్రత్యేక మండపాలు వెలిశాయి. ఆయా ప్రాంతాలలో స్థానికులు రాములోరి కల్యాణ వేడుకల కోసం ప్రత్యే అలంకరణలతో తీర్చిదిద్దారు. ప్రాచీన ఆలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చారు. వేడుకల కోసం ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దారు. స్వాగత తోరణాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. సీతారాముల కల్యాణం కోసం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకువచ్చారు. మధ్యాహ్నం 11 నుంచి 12 గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రోచ్ఛరణాల మధ్య ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణం జరిగింది. కన్నుల పండువగా సాగిన స్వామివారి కల్యాణ పర్వాన్ని వీక్షించి భక్తులు పరవశం పొందారు. మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవానికి కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి దంపత సమేతంగా హాజరయ్యారు. అదేవిధంగా వివిధ ప్రాంతాలలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు తరలివచ్చారు.

# భద్రం కొడుకో..

## మ్యాన్‌హోళ్లు మింగేస్తాయ్!



గుండ్లపోచంపల్లి నుండి మైసమ్మగూడకు వెళ్లే రోడ్డులో పగిలిన మ్యాన్‌హోల్



కొంపల్లికి వెళ్లే మార్గంలో వాహనాల రాకపోకలకు అవరోధంగా మారిన మ్యాన్‌హోల్

**మేడ్చల్, మార్చి 27, ప్రభాతవార్త :** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గుండ్ల పోచంపల్లి డివిజన్‌లోని పలు రహదారులు అధ్వాన్నంగా మారాయి. గుండ్లపోచంపల్లి నుండి మైసమ్మగూడ మార్గంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మాన్‌హోల్ పగిలిపోయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డులో నిత్యం మల్లారెడ్డి కళాశాలకు, అప్పెరల్ పార్క్ కంపెనీలకు వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. అదే విధంగా గుండ్ల పోచంపల్లి నుండి కొంపల్లి వెళ్లే రోడ్డులో డ్రైనేజీ మ్యాన్‌హోల్‌ను రోడ్డుకు ఎత్తుగా కట్టడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు కనీస చర్యలు తీసుకోవడం లేదని మాజీ కౌన్సిలర్ అమరం జైపాల్‌రెడ్డి నిరసన వ్యక్తంచేశారు. పాత మున్సిపల్ కార్యాలయ సమీపంలోని హనుమాన్ టెంపుల్ వద్ద రోడ్డు చెడిపోయి గుంతల మయంగా మారింది. గతంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ ఉన్నప్పుడు సమస్యలపై తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారమయ్యేవని, జీహెచ్ఎంసీలో విలీనం అయిన తర్వాత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. పాలకులు లేకపోవడం, అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలకు సమస్యలు తప్పడం లేదని వాపోతున్నారు. జీహెచ్ఎంపీ సిబ్బంది టాక్స్ వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ సమస్యలు పరిష్కరించడంలో చూపిచంటం లేదని నిరసన వ్యక్తంచేస్తున్నారు.

# ప్రభుత్వ సిరులు పరాయి పాలు

- ఖనిజ సంపదను కొల్లగొడుతున్న మాఫియా
- పట్టాభూముల రైతులను లొంగదీసుకుని ఎర్రరాయి దందా
- పాషపూర్‌లో అనుమతులు లేకుండా తవ్వకాలు
- కర్ణాటకకు భారీగా తరలింపు
- ప్రభుత్వ ఆదాయానికి ఏటా రూ. కోటి గండి
- సిబ్బంది లేక చర్యలు తీసుకోవడం లేదు: తహసీల్దార్



మిషన్‌తో రాయిని కట్ చేస్తున్న కార్మికులు



జెసిబితో చదును చేస్తున్న దృశ్యం

రాళ్లుగా చేసి ట్రాక్టర్లతో తరలిస్తున్న దృశ్యం

**వికారాబాద్ జిల్లాలోని సహజ వనరులలో ఎర్రరాయి (లేటరైట్) అత్యంత విలువైనది. ముఖ్యంగా పెద్దేముల్ మండలం, తాండూర్ పరిసర ప్రాంతాల్లో లభించే ఈ నిక్షేపాలకు పారిశ్రామికంగా భారీ డిమాండ్ ఉంది. సిమెంట్ తయారీలో కీలకమైన ముడి పదార్థం కావడంతో పాటు, నిర్మాణ రంగంలో దీనికి ఉన్న ప్రత్యేకత దృష్ట్యా ఈ రాయికి సరిహద్దుల అవతల విశేష ఆదరణ లభిస్తోంది. అయితే, ఈ డిమాండ్‌నే ఆసరాగా చేసుకుని కొందరు అక్రమ మైనింగ్ మాఫియా ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ పర్యావరణానికి తూట్లు పొడుస్తున్నారు. అధికారుల కళ్లుగప్పి, అనుమతులు లేకుండానే రాత్రికి రాత్రే భారీ వాహనాల ద్వారా ఈ సంపదను పక్క రాష్ట్రమైన కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్నారు. దీనివల్ల అటు ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయ గండి పడటమే కాకుండా, స్థానికంగా భూగర్భ జలాలు అడుగంటిపోవడం, ధూళి కాలుష్యం పెరగడం, రోడ్లు ధ్వంసం కావడం వంటి తీవ్రమైన సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రకృతి ప్రసాదించిన ఈ సహజ సంపద అక్రమార్కుల పాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.**

**పెద్దేముల్, మార్చి 27, ప్రభాతవార్త:** ప్రకృతి సహజ సిద్ధమైన ఖనిజ సంపదను అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్రరాయి తవ్వకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారు. ఎర్రరాయిని యదేచ్ఛగా తెలంగాణలోని పాషపూర్ రాంసింగ్‌తాండా నుంచి కర్ణాటక రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. అమాయక రైతులను మభ్యపెట్టి లావణి పట్టా భూములపై కొన్ని రాబందులు కన్నేసాయి. ప్రభుత్వం సాగు చేసుకోవడానికి భూమి లేని పేద రైతులకు, దళితులకు, గిరిజనులకు లావణి పట్టా భూములు పంపిణీ చేసింది. ఈ భూములను కేవలం వ్యవసాయం కోసం మాత్రమే ఉపయోగించాలి. వీటిని ఇతరులకు అమ్మడానికి, వేరే వాణిజ్య అవసరాలకు వాడకూడదు. ఎర్రరాయి దందాకు పెద్దేముల్ వంటి ప్రాంతాల్లో మైనింగ్ మాఫియా తెలివిగా ఈ లావణి పట్టా భూములను ఎంచుకుంది. పేద రైతులకు కొంత డబ్బు ఆశ చూపి, వారి పొలాల్లో ఉన్న ఎర్రరాయి గుట్టలను తవ్వేస్తున్నారు.

### సొంత భూములుగా కలరింగ్

ఈ భూములు రికార్డుల్లో పట్టా భూములుగా ఉండటంతో, గుట్టుచప్పుడు కాకుండా తవ్వకాలు జరిపి, అవి తమ సొంత భూములే అన్నట్లుగా కలరింగ్ ఇస్తున్నారు. సాధారణంగా మైనింగ్ లీజు ఇవ్వాలంటే ఎన్నో అనుమతులు కావాలి. కానీ లావణి పట్టా భూముల్లో అసలు మైనింగ్ లీజు ఇవ్వడమే చట్ట విరుద్ధం.

### రైతులకు వేలల్లో ముట్టచెప్పి.. కోట్లల్లో ఆదాయం

పెద్దేముల్ మండలంలోని అడ్కిచెర్ల, పాశాపూర్ వంటి గ్రామాల్లో చాలావరకు లావణి పట్టా భూముల్లోనే జెబిసిలు పెట్టి ఎర్రరాయిని తవ్వేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. రైతులకు ఎంతో కొంత ముట్టజెప్పి, వందల కోట్ల విలువైన లేటరైట్ నిక్షేపాలను కటింగ్ మిషన్ ద్వారా ఎర్రరాయిని తీసి టిప్పర్లలో, ట్రాక్టర్లలో కర్ణాటకకు తరలిస్తున్నారు. చట్టం ప్రకారం, లావణి భూమిని వ్యవసాయేతర పనులకు వాడితే ఆ పట్టా రద్దయి, భూమి తిరిగి ప్రభుత్వం స్వాధీనం

మిగతా 2లో

# నెల రోజులుగా సెలవు!



**పశువైద్యాధికారి లేక అవస్థలు**

**వైద్యం అందక మూగజీవాలు విలవిల**

**వారంలో నాలుగు ఆవులు మృతి**

**షాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** పశువైద్యాధికారులు అందుబాటులో లేకపోవడంతో సకాలంలో పశువులకు వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షాబాద్ మండలం సంకేపల్లిగూడ గ్రామానికి చెందిన కాల్వ సాయి కృష్ణారెడ్డి చెందిన పాడి ఆవు గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందింది. గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న పాడిఆవుకు వైద్యం అందించేందుకు షాబాద్ పశువైద్యులను సంప్రదించారు. షాబాద్ పశువైద్యాధికారి గత నెల రోజులుగా సెలవులో ఉండడం, ఇన్చార్జి అధికారి అందుబాటులో లేకపోవడంతో పశువులకు వైద్యం అందడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. గత వారం రోజులుగా సంకేపల్లి గూడ గ్రామానికి చెందిన సాయి కృష్ణారెడ్డికి చెందిన మూడు పాడిఆవులు, అదే గ్రామానికి చెందిన కుమ్మరి చెన్నయ్య ఒక పాడి ఆవు వైద్య అందక మృతి చెందాయని రైతులు తెలిపారు. పశు వైద్యుల నిరక్ష ్యల్ల కారణంగా లక్షల రూపాయల విలువచేసే పాడి ఆవులను కోల్పో తున్నామని రైతులు అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వైద్యులు అందుబాటులో ఉంచాలని కోరారు.

# 'థర్డ్ పార్టీ' బీమా తూచ్..



**ప్రైవేటు ట్రావెల్స్, ఆర్‌టిసి యాజమాన్యాల ఉదాసీనత**

**తనిఖీలపై దృష్టి పెట్టని రవాణాశాఖ**

**ప్రమాద ఘటనలలో బాధితులకు అందని బీమా**

**నిబంధనలు పాటించకపోతే పరిహారం రాదంటున్న ఇన్సూరెన్స్ కంపెనీలు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఇటీవల రోడ్డు ప్రమా దాలు విపరీతంగా పెరగిపోయాయి. నిరుడు యేడాది చివరల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జరిగిన రెండు వరస బస్సు ప్రమాదాల్లో పెద్ద ఎత్తున ప్రాణనష్టం వాటిల్లింది. తాజాగా ఏపీలో మరో బస్సు ప్రమాదంలో 10 మంది సజీవ దహనమైనారు. ఇలాంటి సంఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ ఆర్థిక సహాయం అందజేస్తున్నాయి. క్షత గాత్రుల ఖర్చులు కూడా భరిస్తున్నాయి. అయితే, మరో ముఖ్యమైన అంశాన్ని మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. రహదారులపై తిరుగుతూ ప్రమాదానికి గురి చేసిన, గురైన వాహనాలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ఉందా లేదా అనే విషయం రవాణాశాఖ అధికారులు గమనించడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రైవేటు ట్రావెల్స్ సర్వీసులతో పాటు సరకు రవాణా వాహనాలు వేల సంఖ్యలో ఉన్నాయి. ఆర్టీసీ బస్సులు, అద్దె బస్సులు కూడా రోడ్లపై తిరుగుతున్నాయి. ఆయా వాహనాలను తరచూ తనిఖీలు చేస్తే విస్తుపోయే నిజాలు వెలుగు చూస్తాయి.

మోటార్ వాహనాల చట్టం ప్రకారం, వాహనం వల్ల వేరే వ్యక్తులకు జరిగిన శారీరక గాయాలు, మరణం లేదా ఆస్తి నష్టానికి కలిగే ఆర్థిక భారాన్ని భరించే చట్టబద్ధమైన ఇన్సూరెన్స్ థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్. ఇది ప్రమాద సమయంలో ఎదుటి వ్యక్తికి పరిహారం చెల్లించి, వాహన యజమానికి చట్టపరమైన ఇబ్బందుల నుండి రక్షణ కల్పి స్తుంది. చట్టం ప్రకారం ప్రతి వాహనానికి యేటా థర్డ్ పార్టీ బీ మా, వెహికల్ డ్యామేజ్ బీమా చేసుకోవాలి. సరకు రవాణా, కమ ర్షియల్, టూరిస్ట్ ట్రావెల్స్ సర్వీసుల, ఆర్టీసీ బస్సులు, అద్దె బస్సుల యజమానులు బీమాపై శ్రద్ధ వహించాలి. రవాణాశాఖ అధికారులు కూడా ఈ రకమైన వాహనాల వివరాలను సేకరించాలి. తరచూ సదరు యజమానులకు నోటీసులు ఇవ్వాలి. ప్రతియేటా తమ థర్డ్ పార్టీ, వెహికిల్ డ్యామేజ్ బీమా చేయించాల్సిన బాధ్యత ఓనర్లదే. తనిఖీ నిర్వహించాల్సిన బాధ్యత రవాణాశాఖపై ఎంతో ఉంది. మోటారు బైక్, కార్లకూ ఇలాంటి తరహా బీమా కచ్చితంగా

మిగతా 2లో

# ప్రభుత్వ సిరులు పరాయి పాలు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవాలి. కానీ క్షేత్రస్థాయిలో ఇది జరగడం లేదు.

**సిమెంట్ పరిశ్రమలో కీలకం**

ఎర్రరాయిలో అల్యూమినియం, ఐరన్ ఆక్సైడ్ సమృద్ధిగా ఉంటాయి. సిమెంట్ తయారీలో ముడి పదార్థంగా దీనిని వాడతారు. సిమెంట్ నాణ్యతను పెంచడానికి, బలాన్ని ఇవ్వడానికి ఇది చాలా అవసరం. అందుకే వికారాబాద్ చుట్టుపక్కల ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీలకు ఈ రాయి ప్రధాన వనరు.

**ఇటుకల తయారీలోనూ వినియోగం**

చాలా ప్రాంతాల్లో ఎర్రరాయిని నేరుగా కోసి ఇటుకల (రూపంలో ఉపయోగిస్తారు. ఇవి సాధారణ మట్టి ఇటుకల కంటే ఎక్కువ బరువును మోయగలవని నిర్మాణ రంగ నిపుణులు చెబుతున్నారు. ఈ రాళ్లతో కట్టిన ఇళ్లు వేసవిలో చల్లగా, చలికాలంలో వెచ్చగా ఉంటాయి. ప్రకృతి సిద్ధంగా ఇవి ఉష్ణోగ్రతను నియంత్రిస్తాయి. మరోవైపు రహదారుల నిర్మాణంలో బేస్ కోర్స్‌గా ఎర్రరాయిని వాడతారు. ఇది నీటిని త్వరగా పీల్చుకోదు. కఠినంగా ఉంటుంది. కాబట్టి రోడ్లు ఎక్కువ కాలం మన్నడానికి సహాయపడుతుంది.

**కర్ణాటకలో డిమాండ్**

పాషపూర్‌కు సమీపంలో ఉన్న కర్ణాటకలో ఎర్రరాయికి మంచి డిమాండ్ ఉంది. మన సరిహద్దుకు ఆనుకుని ఉన్న కర్ణాటక జిల్లాల్లో ఈ రాయి వినియోగం చాలా ఎక్కువ. కర్ణాటకలోని కలబురగి (గుల్బర్గా), యాద్గిర్ మరియు బెల్గాం జిల్లాలు సిమెంట్ ఉత్పత్తికి ప్రసిద్ధి. సిమెంట్ తయారీలో లేటరైట్ (ఎర్రరాయి) ఒక ముఖ్యమైన ముడి పదార్థం. వికారాబాద్ జిల్లాలోని పెద్దేముల్, తాండూర్ ప్రాంతాలు కర్ణాటక సరిహద్దుకు చాలా దగ్గరగా ఉంటాయి. రవాణా ఖర్చులు తక్కువ కావడంతో, కర్ణాటకలోని భారీ సిమెంట్ కంపెనీలు ఇక్కడి నుండి ఎర్రరాయిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతాయి.

**నిర్మాణ రంగంలో ప్రాధాన్యం**

ఉత్తర కర్ణాటక ప్రాంతాల్లో ఎర్రరాయిని నేరుగా నిర్మాణ రాళ్లుగా వాడటం సంప్రదాయం. ఈ రాళ్లు గాలికి తగిలే కొద్దీ మరింత గట్టిపడతాయి. ఇతర గ్రానైట్ లేదా మార్బుల్ రాళ్లతో పోలిస్తే ఇవి చౌకగా లభిస్తాయి. కర్ణాటకలోని వేడి వాతావరణానికి ఈ రాళ్లతో కట్టిన ఇళ్లు చల్లగా ఉంటాయి. అందుకే అక్కడ ఇళ్ల గోడలకు, కాంపౌండ్ వాల్స్‌కు వీటిని ఎక్కువగా ఉపయోగిస్తారు. కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో ఎర్రమట్టి లభ్యత తక్కువగా ఉండటం వల్ల, సాధారణ ఇటుకల ధరలు ఎక్కువగా ఉంటాయి. దానికి ప్రత్యామ్నాయంగా వికారాబాద్ జిల్లా నుండి వెళ్లే ఈ ఎర్రరాయి తక్కువ ధరకే నాణ్యమైన నిర్మాణానికి ఉపయోగపడుతుంది.

**తక్కువ ఖర్చుతో భారీ ఆదాయం**

సిమెంట్ కంపెనీల నుండి నిరంతరం ఆర్డర్లు ఉండటంతో ఇదే అదునుగా భావించిన అక్రమార్కులు కర్ణాటకలోని కుంచారం, షాదిపూర్ తదితర ప్రాంతాలకు ఖనిజ సంపదను తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రికి రాత్రే అక్రమ రవాణా జరుగుతోంది. నిత్యం పదుల సంఖ్యలో వాహనాలలో ఎర్రరాయిని తరలిస్తుండగా చుట్టు పక్కల పంట పోలాలు ఎరుపు రంగుగా మారి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని రైతులు వాపోతున్నారు.

**లీజు లేకుండానే ...**

ప్రభుత్వ భూములలో ఎర్రమట్టి తవ్వాలంటే ముందుగా అనుమతి తీసుకోవాలి. రెవెన్యూ శాఖ నుంచి ఎన్ఒసి తీసుకుని మైన్స్ శాఖ ద్వారా లీజు పొందాలి. రాయల్టీ ఫీజు చెల్లించిన తర్వాతే మట్టిని తరలించాలి. కానీ ఇక్కడ ఆ నిబంధనలు ఏమీ అమలు కావడంలేదు. దర్జాగా ఏళ్ళ తరబడి ఎర్రరాయిని తవ్వేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అడిగే నాథుడే లేకుండా పోయారని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

**పర్యావరణానికి చేటు**

మరోవైపు ప్రభుత్వ ఖజానాకు ఏటా కోటి రూపాయల వరకూ ఆదాయం గండిపడుతోందని స్థానికులు చెబు తున్నారు. పెద్దేముల్ ప్రాంతంలో ఈ నిక్షేపాలు సహజ వనరులు కాబట్టి, వీటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం మైనింగ్ చేస్తేనే అటు ఆదాయం, ఇటు పర్యావరణం రెం దూ సురక్షి తంగా ఉంటాయి.

**మా దృష్టికి వచ్చింది : తహసిల్దార్**

ఈ విషయంపై తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ... ఎర్రరాయిని తరలిస్తున్న వ్యవహారం తమ దృష్టికి వచ్చిందన్నారు. కార్యాలయంలో సిబ్బంది లేనందున అక్కడికి పంపలేకపోయామని చెప్పారు. రెండు మూడు రోజులలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**మాకు తెలియదు, విచారించి చర్యలు తీసుకుంటాం : మైన్స్ డిప్యూటి డైరెక్టర్**

అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్రరాయిని తరలిస్తున్నారని మైన్స్ డిప్యూటి డైరెక్టర్ సత్యనారాయణను వివరణ కోరగా, ఈ విషయం తమకు తెలియదని అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తూచ్

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలి. కార్లకు, బైక్‌లకు థర్డ్ పార్టీ బీమా మూడేండ్లకు, వెహికల్ డ్యామేజ్ బీమా యేటా చేపట్టాలన్న నిబంధనలు ఎక్కడా అమలు కావడం లేదు. తరచూ వాహనాలను తనిఖీ చేస్తే చాలా వాహనాలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ డ్యాకుమెంట్లు కనిపించవని అంటున్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే ఇన్సూరెన్స్ కంపెనీల వైపు యజమానులు పరిగెడుతున్నారు.

ప్రస్తుతం దేశంలోని దాదాపు అన్ని జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ నిర్వహణలో పలు బీమా సంస్థలు ఉన్నాయి. వాటితో పాటు పుట్టగొడుగుల్లా అనేక ప్రైవేటు బీమా కంపెనీలు ఉన్నాయి. తక్కువ ప్రీమియం, వాహనదారులకు ఎక్కువ డిస్కౌంట్‌లు ఇస్తా మంటూ ముందుకు వస్తున్నాయి. వాటికి తోడు అనేక డొల్ల కంపె నీలు కూడా మార్కెట్లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ నిర్వహణలో బీమా ప్రీమియం, డిస్కౌంట్‌లపై అధికారులు కచ్చితంగా వ్యవహరిస్తున్నారు. లాలూచీకి తావివ్వకుండా ప్రీమియం ధరలను ఇస్తూ వాహనదారులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. పలు ప్రైవేటు కంపెనీలు అధిక డిస్కౌంట్ ఇస్తున్నా ప్రమాదాలు జరిగిన సమయంలో జవాబుదారీగా వ్యవహరించడం లేదని విమర్శలు వస్తున్నాయి. పలు డొల్ల కంపెనీలైతే వాటి ఆఫీసులు ఎక్కడున్నాయో ఇప్పటికీ తెలియడం లేదు. నకిలీ బీమా సౌకర్యం కల్పించే కంపెనీలు పుట్టుకొచ్చినట్లు అనేక సంఘటనలు వెలుగు చూశాయి. పోలీసులు కేసులు నమోదు చేసిన దాఖలాలు ఉన్నాయి. అయినా చాలామంది వాహనదారుల్లో ఇంకా అవగాహన కలుగడం లేదు. తక్కువ ప్రీమియం ఆశతో ఎక్కడెక్కడో తమ వాహ నాలకు బీమా చేయించుకుంటున్నా ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రం బాధితులకు ఎలాంటి పరిహారం ఇవ్వలేని పరిస్థితి నెలకొంటోంది.

ఈ తరహా వాహనాలన్నింటికీ థర్డ్ పార్టీ, వెహికల్ డ్యామేజ్ బీమా వసతులు ఉన్నా పలు నిబంధనలు పాటించాలని కంపెనీలు చెబుతున్నాయి. దీనిపై చాలామందికి అవగాహన లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

నిబంధనల ప్రకారం సరకు రవాణా వాహనాల్లో అధిక బరువు తరలించరాదు. కెపాసిటీకి మించి తరలించిన వాహనం ప్రమాదానికి గురైతే బీమా సౌకర్యం వర్తించదని కంపెనీలు స్పష్టం చేస్తున్నాయి. అంతేకాకుండా ప్రజా రవాణా చేసే వాహనాలు కూడా కెపాసిటీకి మించి రవాణా చేయకూడదు. ఆర్టీసీ, ట్రావెల్స్ బస్సుల్లో సీట్ల పరిమితి ప్రకారమే రవాణా చేయాల్సి ఉంటుంది. కెపాసిటీకి మించి ఒక్క మనిషి ఎక్కువగా ఉన్నా బీమా వర్తించదని బీమా సంస్థలు స్పష్టం చేస్తున్నాయి.

**చేవెళ్ల బస్సు ప్రమాదంలోనూ అందని పరిహారం**

మూడు నెలల క్రితం చేవెళ్ల మండలం ఖానాపూర్ పరిసరాలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో టిప్పర్, తాండూరు ఆర్టీసీ డిపో అద్దె బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో 19 మంది మృత్యువాత పడ్డారు. తక్షణ సహాయం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం అందజేశాయి. కానీ సదరు బస్సు ద్వారా మాత్రం మృతుల కుటుంబాలకు చిల్లిగవ్వ కూడా రాలేదని సమాచారం. అద్దె బస్సు యజమాని ఆస్తులు అమ్ముకొని బాధితులకు నయానో బయానో ఇచ్చి ఆర్థికంగా చితికిపోయారు. ప్రమాదానికి గురైన బస్సు పూర్తిగా నుజ్జునుజ్జయింది. దాని విడి భాగాలు కూడా పనికిరాకుండా పోయాయి. బస్సులో కెపాసిటీకి మించి ప్రయాణికులను తరలించినట్లు విచారణలో తేలింది. ప్రైవేటు బీమా కంపెనీ ద్వారా థర్డ్ పార్టీ ఇన్సురెన్స్ చేయించుకున్నా కెపాసిటీకి మించి రవాణా చేశారన్న నిబంధనల వల్ల కవరేజీ ఇచ్చేందుకు నిరాకరించినట్లు తెలిసింది. తమకు న్యాయం కావాలని బాధితులు కోర్టును ఆశ్రయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి ఈ బస్సును ఆర్టీసీ అద్దెకు తీసుకుంది. యజమానితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఫలానా రూట్లో బస్సు నడుపుతారు. వారి ఒప్పంద గడువు ప్రకారం బస్సు బాధ్యత కూడా ఆర్టీసీదే అవుతుందని, ఇలాంటి ప్రమాదాల్లో సంస్థ చేతులెత్తేయడం తగదని పలువురు న్యాయ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇలాంటి సంఘటనల నేపథ్యంలో రవాణాశాఖ అధికారులు వాహనాలపై కొరడా ఝళిపించాలని మేధావులు సూచిస్తున్నారు.

# కమనీయం.. రాములోరి కల్యాణం

**రంగారెడ్డి అర్బన్, కందుకూరు, మార్చి 27, ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. మహేశ్వరం, కందుకూరు, ఆమనగల్లు, ఇబ్రహీంపట్నం, తలకొండపల్లి తదితర మండలాల్లో ఆలయాలు భక్తులతో కళకళలాడగా, గ్రామాలు అన్నీ పండుగ వాతావరణంలో మునిగిపోయాయి. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవానికి కేంద్ర మంత్రి జీ . కిషన్ రెడ్డి దంపతులతో కలిసి హాజరై వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. స్వగ్రామంలో జరిగిన ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని సీతారామచంద్ర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కేంద్ర మంత్రివర్యుల రాకతో తిమ్మాపూర్ గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. భక్తులతో కలిసిమెలిసి పూజల్లో పాల్గొన్న ఆయన సరళత, ఆధ్యాత్మికత పట్ల ఉన్న అభిమానం అందరినీ ఆకట్టుకుంది. జిల్లాలోని ఇతర మండలాల్లో ఉదయం నుంచే భజనలు, నామసంకీర్తనలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించగా, మధ్యాహ్నం సీతారాముల కళ్యాణాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణాలు మంగళవాద్యాలతో మారుమోగగా, భక్తులు హర్షధ్వానాలతో పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు విస్తృతంగా ఏర్పాటు చేసి ప్రసాదాలు పంపిణీ చేశారు. మహిళలు మంగళహారతులతో పాల్గొని భక్తిని వ్యక్తం చేయగా, యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. చిన్నారులు కూడా ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు మరింత రంగు చేకూర్చారు. కందుకూరు, ఆమనగల్లు, తలకొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సమన్వయంతో వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షించారు. పల్లె పల్లెల్లో నిర్వహించిన ఈ శ్రీరామనవమి కళ్యాణోత్సవాలు భక్తి, ఆనందాల నిండిన ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించగా, తిమ్మాపూర్ గ్రామంలో కేంద్ర మంత్రి హాజరు ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిం.



గుండ్లపోచంపల్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్ పాత పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు, భక్తులు

**మేడ్చల్‌లో..**

**మేడ్చల్, మార్చి 27. ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదినోత్సవం సందర్భంగా గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ సర్కిల్ పరిధి గుండ్లపోచంపల్లి డివిజన్ లోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. అదే విధంగా గౌడవెల్లి గ్రామంలో వేడుకలు కనుల పండుగగా జరిగాయి.

మేడ్చల్ పట్టణంలో ఉత్సవాలు కనుల పండుగగా జరిగాయి. శ్రీరామ నవమి పురస్కరించుకుని పట్టణంలోని పాత మేడ్చల్‌లో మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో హరికథా కాలక్షేప కార్యక్రమాన్ని వారం రోజులు నిర్వహించారు. అదే విదంగా పట్టణంలోని పాత హనుమాన్ ఆలయం వద్ద, రైల్వే స్టేషన్, రాఘవేంద్రయ్య కాలనీలోని హనుమాన్ ఆలయంలో పెద్ద ఎత్తున కళ్యానోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు శైలజా హరినాథ్, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్తా, యువజన సంఘాల సభ్యులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

**శంషాబాద్‌లో..**

**శంషాబాద్ , మార్చి 27, ప్రభాతవార్త :** కమనీయం... కమనీయం... సీతారాముల కళ్యాణం... ఎటు చూసినా జైశ్రీరామ్... జై జై రామా జానకి రామ.... రామనామ స్మరణలతో నాలుగు దిక్కులు మార్మోగగినవి. శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం శంషాబాద్ పట్టణంతో పాటు మండలంలోని ప్రధాన ఆలయాలు, ఆయా గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్కూడ పరిధిలోని అమ్మపల్లి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించారు.

**జవహర్‌నగర్‌లో..**

**జవహర్‌నగర్, మార్చి 27. ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జవహర్‌నగర్‌లోని రాములవారి టెంపుల్ సముదాయంలో శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ దంపతులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కాలనీ వాసులు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. దేవాలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కళకళలాడింది. కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అతిథి సత్కారం, అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

**కొడంగల్‌లో ..**

**కొడంగల్, మార్చి 27, ప్రభాతవార్త:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణమహోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలోని అభయాంజనేయస్వామి, చితారుపెరుమాళ్ళ దేవాలయంతో పాటు మండల పరిధిలోని టేకుల్‌కోడ్‌లో సీతారాముల కళ్యాణమహోత్సవం వందలాది మంది భక్తుల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. సీతారాముల కళ్యాణమహోత్సవం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి సాంప్రదాయబద్దంగా పురోహితులు కళ్యాణ



మహోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం కోసం భక్తులు తీసుకువచ్చిన కళ్యాణ తలంబ్రాలను చల్లుతు మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణోత్సవంలో మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్, మున్సిపల్ వైస్ చైర్మేన్ శంకర్‌నాయక్‌ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. పురోహితులు కిట్టుస్వామి తదితరుల అద్వర్యంలో వేదమంత్రాల మద్య కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆనంద్ లామోటీ, బత్తుల మల్లయ్య, కొత్త ఎల్లయ్య, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరాముడి ఆదర్శాలను అనుసరించాలి**

**మొయినాబాద్, మార్చి 27, ప్రభాతవార్త :** హిందూ పండుగలో ఒకటైన శ్రీ రామ నవమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి తెల్లవారుజాము నుండే భక్తులతో ఆలయాలు కితకితలు లాడాయి మొయినాబాద్ మున్సిపాలిటీ మండల గ్రామాల్లో శ్రీరామనవమి పర్వదినాన్ని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు తరలివచ్చి సీతారాముల దర్శనం కోసం బారులు తీరారు. మున్సిపాలిటీలోని గ్రామాలు మండల పరిధిలోని, గ్రామాలు అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో రామనామ స్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనేక చోట్ల శోభాయాత్రలు నిర్వహించగా, భజనలు, కీర్తనలు భక్తులను అలరించాయి. ఆలయాలను పూలతో అలంకరించి, ప్రత్యేక దీపాలంకరణలు చేశారు సీతారాముల కల్యాణాన్ని ప్రతి గ్రామంలో జరపడంతో భక్తులు ఆ వేడుకను చూసి తరించారు అనంతరం., పానకం, బెల్లం పానీయాలు, వడపప్పు వంటి నైవేద్యాలను సమర్పించారు. కొన్నిచోట్ల అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. శాంతి, ధర్మం, న్యాయం ప్రతీక అయిన శ్రీరాముడి ఆచరణను జీవితంలో అనుసరించాలని పండితులు సూచించారు. శ్రీరామనవమి పర్వదినం ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతకు దోహదపడుతుందని వారు తెలిపారు.

**షాబాద్‌లో..**

**షాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** సీతారాముల కళ్యాణం షాబాద్ మండలంలోని సీతారాంపూర్, షాబాద్, ముద్దెంగూడ, కుమ్మరిగూడ, నాగర్ గూడ, తిర్మలాపూర్, సర్దార్నగర్, హైతాబాద్, తాళ్లపల్లి, సంకేపల్లిగూడ, ఆస్పల్లిగూడ, మద్దూర్ తదితర గ్రామాల్లో కన్నుల పండువగా జరిగింది. సీతారాంపూర్ గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహిం చిన కళ్యాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి ధర్మపత్ని కవిత, మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి దంపతులు, గ్రామస్తులు తీసుకువచ్చిన ముత్యాల తలంబ్రాలు తీసుకువచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ జడ్పీ చైర్మన్ పట్నం సునీతమహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు పామైన జ్యోతిభీం భరత్, సర్దార్ నగర్ ఏఎంసీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, జిల్లా లీగల్సెల్ నాయకుడు పీసరి సతీష్ రెడ్డి, ఆలయ ఈవో శ్రీనివాసులు, సర్పంచ్ పావనిచెన్నయ్య, మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి తదితరులు స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్నారు. స్వామి వారి కళ్యాణం తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి ఆద్వర్యంలో బందోబస్తు



షాబాద్ మండలంలో సీతారాముల కళ్యాణ మహోత్సవ దృశ్యం



నందిగామలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నిర్వహించారు.

**శ్రీరాముడు ప్రతి ఒక్కరికి ఆదర్శం**

**నందిగామ, మార్చి 27, ప్రభాతవార్త :** పితృ వాక్య పరిపాలకుడు, అన్న దమ్ములకు ఆదర్శ ప్రాయుడైన శ్రీరాముడు లోకకళ్యాణార్థమై అవతరించాడని షాద్నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, టీపీసీసీ ఓబీసీ విభాగం చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరిం చుకొని నందిగామ మండల కేంద్రంలోని శ్రీ శివ రామాంజనేయ స్వామి దేవాలయంలో సర్పంచ్ కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన రాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యానికి ధర్మానికి ప్రతీకగా నిలిచిన శ్రీరాముడు ప్రతి ఒక్కరికి ఆదర్శం అన్నారు. శ్రీరాములవారి కళ్యాణానికి నందిగామ గ్రామానికి చెందిన సోమ నరేందర్, సూర్య ప్రకాష్ కుటుంబ సభ్యులు పుస్తె మెట్టెలు అందజేశారు. నందిగామ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎదిరే వెంకటయ్య గౌడ్ భక్తజనులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ నర్సింలు, కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య, వార్డు సభ్యులు అగ్గిప్రసాద్, అగ్గి సూరి, చించేటి శివ, బొమ్మగల నర్సింలు, టైలర్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి, నాయకులు శివగళ్ళ సుమన్, శ్రీకాంత్ గౌడ్, చించేటి కృష్ణ, ప్రభయ్య, అంజయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.

**దుద్యాల్‌లో ..**



**దుద్యాల్, మార్చి 27, ప్రభాతవార్త:** మండలంలో శ్రీరామనవమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. చిల్ముల్ మైలారం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. పలువురు ప్రముఖులు, నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. యుగయుగాలకు తరగని వ్యక్తిత్వం పరిపాలనకు ఆదర్శం మన శ్రీరామచంద్రమూర్తి జీవితం అని కొనియాడారు.

**షాద్‌నగర్‌లో ఘనంగా శోభాయాత్ర**

**షాద్‌నగర్, మార్చి 27, ప్రభాతవార్త :** శ్రీరామ నవమి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీరామ శోభాయాత్రను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు బండారు రమేష్, అందే బాబయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, చట్ల వెంకటేష్, బసవం అప్ప (చైర్మన్), అందే మోహన్ (వైస్ చైర్మన్), హిందూ వాహిని అధ్యక్షుడు రాఘవేందర్, బిజెపి ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ తదితరులు పాల్గొన్నారు. ఈ శోభాయాత్రలో వేలాది మంది కార్యకర్తలు, శ్రీరామ భక్తులు ఉత్సాహంగా పాల్గొని భక్తి భావాన్ని చాటారు. కార్యక్రమం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగింది.



శ్రీ సీతారాముల కళ్యాణం.. సీతము రారండి.. అంటూ తరలివచ్చిన వేలాది భక్తులతో పాటు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం, వైస్ చైర్మన్ అందేమోహన్, బిజెపి నేత నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు జడ్పిటిసి కందివరం సూర్యప్రకాష్, వంకాయల నారాయణరెడ్డి, రఘునాథ్ యాదవ్, కుమార్ గౌడ్, ఫరూక్ నగర్ (జానంపేట) పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీలో జరిగిన సీతారామ కళ్యాణ ఉత్సవానికి తరలివచ్చారు. ఉత్సవంలో పాల్గొని స్వామివారి దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు వారిని సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఏ మచ్చ లేకుండా రాజ్యాన్ని పాలించిన శ్రీరామచంద్రుడు అందరికీ ఆదర్శమని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక మయమైన ఈ ఉత్సవంలో పాల్గొనడం తనకు దక్కిన భాగ్యంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఉత్సవాలు ప్రతి ఒక్కరిని ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు నడిపిస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి సీనియర్ నాయకులు హాజరై కళ్యాణ మహోత్సవ తిలకించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అంధే మోహన్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, చెంది తిరుపతి రెడ్డి, మురళీ మోహన్, దిలీప్, బచ్చలి నరేష్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, ముబారక్ అలీ ఖాన్, సాధిక్, మాధవులు యాదవ్, యదిగిరి యాదవ్, శ్రీ నివాస్, తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేటలో..**

**శామీర్‌పేట, మార్చి 27, ప్రభాతవార్త :** దేవరయాంజాల్‌లోని రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా జరిగిన శ్రీసీతారాముల కల్యాణోత్సవంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం శామీర్‌పేట డివిజన్ పరిధిలోని దేవరయాంజాల్‌లోని రామాలయంలో జరిగిన శ్రీసీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొని శ్రీస్వామి వారిని ఆయన దర్శించుకున్నారు. ఆ తరువాత దేవరయాంజాల్‌లోని శ్రీహనుమాన్ దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పాల్గొని శ్రీఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.



కల్యాణోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పి.లక్ష్మినారాయణ, మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిలు జైపాల్‌రెడ్డి, వి.సునీత, మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు. శామీర్‌పేటలోని శ్రీవీరభద్రస్వామి ఆలయంలో జరిగిన శ్రీసీతారాముల కల్యాణోత్సవంలో మల్లారెడ్డి విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ భద్రారెడ్డి పాల్గొన్నారు. దీనిలో శామీర్‌పేట గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, గ్రామ మాజీ ఎంపిటిసి వి,సుదర్శన్, మాజీ ఉపసర్పంచు ఎన్.రమేశ్, నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, డి.నవీన్, బి.వెంకటేశ, పలువురు గ్రామ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**రామాయణం కేవలం ఒక కథ కాదు**

**బంట్వారం, ప్రభాతవార్త :** బంట్వారం మండలంలోని పలు గ్రామాలలో శ్రీరామ నవమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సీతారాముల కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి పెళ్ళి సందడిలో పాల్గొన్నారు. బంట్వారం మండల కేంద్రంతో పాటు నాగ్వారం, తొర్మామిడి, యాచారం, సల్బత్తాపూర్, యాచారం గ్రామాలలో సీతారాముల కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది గోపాల్ రెడ్డి సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొని మాట్లాడారు. సీతారాములు ప్రపంచానికే మార్గదర్శకమని, రామాయణం కేవలం ఒక కథ కాదని, నారాయణుడే మానవుడిగా అవతరించి మానవుడు ఎలా జీవించాలో మార్గదర్శకంగా నడిచి చూపించిన పురుషోత్తముడని అన్నారు.

**ఘట్‌కేసర్‌లో ...**

**ఘట్‌కేసర్, మార్చి 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిలతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు రాములోరి కళ్యాణంలో పాల్గొన్నారు.

**ఆమనగల్లులో ..**

**ఆమనగల్లు, మార్చి 27, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో అంగడి బజార్ ప్రాంతంలోని హనుమాన్ దేవాలయం, ఆమన గల్లు జంగారెడ్డిపల్లి గ్రామాల మధ్యగల మాడుగుల రహ దారిలోని అంతిరింతిరి కొండ ఆంజనేయ స్వామి దేవాలయం, పోలపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం, విటాయిపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయాలలో భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా జరిపారు. అంగడి బజార్ హనుమాన్ దేవాలయంలో దంపతులు ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ నేనావత్ పత్యా నాయక్ అనూరాధ, వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి, పాపిశెట్టి రాము కళ్యాణి, సావిత్రి అల్లాజి గౌడ్, మొక్తాల వెంకటయ్య దంప తులు, జన్నంపల్లి నరసింహ దంపతులతోపాటు ఇతరులు స్వామివార్లకు కళ్యాణం జరిపించారు.

**తలకొండపల్లిలో..**

**తలకొండపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని లింగ రావు పల్లి గ్రామపంచాయతీ పరిధి లో గల రామకృష్ణాపురం గ్రామంలో సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి దంపతులు, కేశవరెడ్డి దంపతులు పాల్గొని సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించారు. తలకొండపల్లిలో నీలక్షి మ్మ నరసింహ స్వామి గుట్టపైన నిర్వహించిన సీతారాముల కళ్యాణ ఉత్సవానికి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కుటుంబ సభ్యులు కుమారుడు అఖిల్ దంపతులు, సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులు పద్మ నరసింహ పెరుమాళ్ల లలిత జ్యోతయాలు పాల్గొన్నారు.

**మహేశ్వరం మండలంలో..**

**మహేశ్వరం, మార్చి 27,ప్రభాతవార్త:** మహేశ్వరం లో శ్రీ సీతారాముల కల్యాణాన్ని అత్యంత ఘనంగా కన్నుల పండువగా నిర్వహించారు. సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జోరల రమేష్ తదితరులు పాల్గొన్నారు. పెండ్యాల గ్రామంలో స్థానిక నాయకులు విష్ణువర్ధన్ చారి ఆధ్వర్యం వహించారు. సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ అనసూయ అంజయ్య, పాల్గొన్నారు. మన్‌సాన్ పల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వట్టెల పుష్పమ్మ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యం వహించారు.



సీతారాముల కళ్యాణానికి హాజరైన మున్సిపల్ చైర్మన్



టేకుల్‌కోడ్‌లో సీతారాముల కళ్యాణ మహోత్సవం



నక్కర్త హనుమాన్ దేవాలయ నూతన కమిటీ సభ్యులు

## నక్కర్త హనుమాన్ దేవాలయాన్ని అధునాతనంగా తీర్చిదిద్దుతా

**యాచారం,మార్చి 27, ప్రభాతవార్త:** నక్కర్త హనుమాన్ దేవాలయాన్ని అధునాతనంగా తీర్చిదిద్దుతానని నూతన ఆలయ కమిటీ చైర్మన్ సిందం అంజయ్య అన్నారు. యాచారం మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లి గ్రామంలో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవనం నవమి పురస్కరించుకొని ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సర్పంచ్ ముచర్ల సుగుణ సంపత్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ చైర్మన్ గా సిందం అంజయ్య, వైస్ చైర్మన్‌గా బండ రాజు,ప్రధాన కార్యదర్శిగా కొంగళ్ల యాదగిరి, సమన్వయకర్తగా కలకొండ అంజయ్య, కోశాధికారిగా వంగూరి శ్రీశైలంలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ.. యాచారం మండలంలోని నకర్త మేడిపల్లిలో అతిపెద్ద గ్రామ పంచాయతీ అని గ్రామంలో ఉన్న ఆలయాల్లో ఆంజనేయస్వామి ఆలయం అతి పురాతనమైనది అన్నారు. ఆలయాన్ని అధునాతనంగా తీర్చిదిద్ది ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తమపై నమ్మకం విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన గ్రామ పెద్దలకు సర్పంచ్‌కి శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వంగూరి జంగయ్య జామ గుండాలు సింధం రవి, నరసింహ, జంగయ్య, మల్లేష్ ,శ్రీకాంత్ ,వెంకటేష్, నవీన్, కృష్ణ, బన్నె శ్రీశైలం, బీరప్ప ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లో బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం

**జవహర్ నగర్, మార్చి 27, ప్రభాతవార్త:** జవహర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని మదర్ థెరిస్సా వికలాంగుల కాలనీలో శ్రీరామనవమి సందర్భంగా బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ కారింగుల నిహారిక వెంకట్ గౌడ్, మాజీ సర్పంచ్ కారింగుల జ్యోతి శంకర్ గౌడ్ తదితరులు ప్రారంభించారు.మొదటి రోజు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలు అవసరమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.




## నిరుపేదలకు గూడు కల్పించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

..ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

**పెద్దేముల్, మార్చి 27, ప్రభాతవార్త:** గూడు లేని నిరుపేదలకు గూడు కల్పించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం గిర్మాపూర్‌లో నూతనంగా నిర్మించిన హరిజన్ సంగీత వెంకటప్ప ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యాక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్దిదారులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ నాడు, నేడు ఇందిరమ్మ ఇళ్ళను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. అటువంటి ఇందిరమ్మ ఇళ్ళలో సిరిసంపదలు కలిగి లబ్దిదారులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నిలువ నీడ లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళతో ఎంతో లబ్ది చేకూరుతుందని అన్నారు. లబ్దిదారులు సంగీత వెంకటప్ప మాట్లాడుతూ తమ సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఆనందం వ్యక్తంచేస్తూ సిఎం రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివరాం నాయక్, ఏబ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు, తాండూరు మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ పట్లోల్ల బాల్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌గౌడ్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు భూమి పూజ



సిసి రోడ్లు పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాన్సింగ్

**ధారూర్,మార్చి 27,ప్రభాత వార్త :** ధారూర్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్రూమ్ కాలనీ సమీపంలో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ధారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాన్సింగ్‌పారంభించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీ వాసుల రవాణా సౌకర్యార్థం నాణ్యతా ప్రమాణాలతో ఈ రోడ్డు పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రేమీల చిన్నయ్య గౌడ్, ఉప సర్పంచ్ ఎండి జాంగిర్ పాల్గొని అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు బుజ్జాయ్య గౌడ్, అశోక్, కిరణ్, మల్లేష్, రఘు గౌడ్, ఎల్లప్ప తదితరులు పాల్గొని పనుల పురోగతిపై చర్చించారు. ప్రజల సౌకర్యమే పరమావధిగా మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు.

## ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రం ఏర్పాటు

**మోమిన్‌పేట్, మార్చి 27, ప్రభాతవార్త:** వేసవి కాలంలో భగ భగ మండుతున్న ఎండలలో ప్రజలు బయటికి వెళ్లినప్పుడు దాహార్తిరి తీర్చుకోవడానికి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. మోమిన్‌పేట మండల పరిధిలోని వెల్‌చాల్ గ్రామ ప్రయాణ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిధులుగా మర్పల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ మహేందర్ రెడ్డి, మోమిన్‌పేట్ ఎస్‌ఐ భరత్‌భూషణ్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు బయటికి వెళ్లినపుడు ప్రథమంగా కావలసింది నీరు, కాబట్టి దాహం తీర్చుకోవడానికి కావాల్సింది నీరు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛందంగా ముందు ఆలోచనతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ శ్రీనివాస్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ రమేష్, మండల పిఏసీఎస్ డైరెక్టర్ విజెందర్ రెడ్డి, గ్రామ పెద్దలు రాంచంద్రయ్య, యువనాయకులు రఘురాంరెడ్డి, సంజీవ రెడ్డి, దామోదర్ సాగర్, పాండు, నాగయ్య, శ్రీనివాస్, సంగయ్య గ్రామ వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# అంగన్‌వాడీకి నూతన రూపు రేఖలు

**తిమ్మాపూర్‌లో ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**కందుకూరు,మార్చి 27,ప్రభాత వార్త:** అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన కళ ఏర్పడిందని కేంద్రామంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మహేశ్వరం సమగ్ర శిశు అభివృద్ధి సేవల ప్రాజెక్ట్ పరిధిలోని కందుకూరు మండలం రాచలూరు సెక్టార్ తిమ్మాపూర్1 అంగన్‌వాడీ కేంద్రాన్ని పునరుద్ధరించి నూతన రూపంలో అందుబాటులోకి తీసుకు వచ్చారు. ప్రముఖ సంస్థ అమెజాన్ సహకారంతో చేపట్టిన ఈ పునరుద్ధరణ పనులు పూర్తికాగా, కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరై అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్నారులతో ముచ్చటించి, వారికి యూనిఫారాలను పంపిణీ చేశారు. చిన్నారుల విద్య, ఆరోగ్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. కార్యక్రమంలో శాంతిశ్రీ , గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ సంధ్య , మహేశ్వరం ప్రాజెక్టు సీడీపీఓ అంజమ్మ , గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. అమెజాన్ సంస్థ ప్రతినిధులు టాటాజీ, రిషిక, పార్థసారథి, సురేష్ పర్యవేక్షకుడు, శ్రీలత, శోభ, సువర్ణ తదితరులు హాజరయ్యారు.ఈ అంగన్‌వాడీ కేంద్రంలో 3 నుండి 6 సంవత్సరాల మధ్య వయస్సు గల చిన్నారులకు పాఠశాల ముందు విద్య అందించబడుతోంది. పునరుద్ధరణతో కేంద్రంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో చిన్నారులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించబడింది.గ్రామస్థుల హర్షధ్వానాల మధ్య కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



చిన్నరులకు యూనిఫాం అందజేస్తున్న కేంద్రమంత్రి

# రోడ్డు నిబంధనలు పాటిద్దాం

**- పాణాలు కాపాడుకుందాం**

**- దౌల్తాబాద్ హైస్కూల్లో 'అరైవ్ అలైవ్' అవగాహన సదస్సు**

**- విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన ఎస్సై కె.వేణుకుమార్**

**దౌల్తాబాద్,మార్చి 27,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ రోడ్డు రవాణా నిబంధనలను తూచా తప్పకుండా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని దౌల్తాబాద్ సబ్‌ఇన్‌స్పెక్టర్ కె.వేణుకుమార్ అన్నారు.దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై వేణుకుమార్ విద్యార్థులకు గ్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ట్రిపుల్ రైడింగ్ చట్టరీత్యా నేరం అని,అతివేగం,రాంగ్ సైడ్ ఓవర్‌టేకింగ్ ,డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడటం,మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రాణాంతకమైన నష్టాలను గురించి విద్యార్థులకు వివరించారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

పాఠశాలలో నేర్చుకున్న ఈ నియమాలను విద్యార్థులు తమ తల్లి దండ్రులకు,బంధువులకు వివరించి వారిలో మార్పు తీసుకురావాలని ఈ సంధర్భంగా ఎస్ఐ పిలుపునిచ్చారు.ఈ అవగాహన సదస్సులో పోలీస్ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపి నిధులతో అభివృద్ధి పనుల జోరు

**ధారూర్, మార్చి 27,ప్రభాత వార్త:** చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ నిధులు ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 10 లక్షల వ్యయంతో ధారూర్ మండలంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మండలంలోని నాగారం ( 5 లక్షలు), ధారూర్ స్టేషన్ పరిధిలో 5 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ పనులకు వికారాబాద్ దిశా కమిటీ సభ్యులు వడ్ల నందు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, మండల అధ్యక్షులు రాజునాయక్ కలిసి భూమి పూజ నిర్వహించారు.నాగారం గ్రామంలో సర్పంచ్ నీరటి లక్షి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఏనుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోవర్ధన్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, వివేకానంద రెడ్డి, గోపాల్ రెడ్డి మరియు వార్డు సభ్యులు సూర్యకాంత్, వెంకట్, నర్సింలు, వినోద్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ధారూర్ స్టేషన్ గ్రామంలో సర్పంచ్ సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు.



# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

**-రెండు ట్రాక్టర్లను,ఒక జేసీబీని స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**-కేసు నమోదు చేసిన ఎస్ఐ వేణుకుమార్**

**దౌల్తాబాద్,మార్చి 27,ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని దౌల్తాబాదలో అక్రమఇసుక రవాణాపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు.మండలంలోని సుల్తానపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను పోలీసులు పట్టుకున్నారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు జెసిబి సహాయంతో అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లలో నింపుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకొని దాడులు నిర్వహించారు.నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను,ఒక జెసిబిని స్వాధీనం చేసుకొని దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి,అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.మండలంలో ఎక్కడైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపినా,రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఈ సందర్భంగా హెచ్చరించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు,జెసిబి

# సెల్ ఫోన్ దొంగల ముఠా గుట్టురట్టు

**-25 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న సిసిఎస్ పోలీసులు**

**వికారాబాద్, ప్రభాతవార్త :** సెల్ ఫోన్ దొంగల ముఠా గుట్టును సీసీఎస్ పోలీసులు రట్టు చేశారు. ఈ విషయమై సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్‌రాయ్ శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. వికారాబాద్ జిల్లాలో రద్దీగా ఉండే కూరగాయల మార్కెట్ ప్రాంతాలలో ఖరీదైన సెల్ ఫోన్లను లక్ష్యంగా చేసుకొని దొంగ తనాలకు పాల్పడుతున్న ముఠాను చాకచక్యంగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో సెల్ ఫోన్ దొంగతనాలను నివారించడానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు సిసిఎస్. వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని వికారాబాద్, బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన సెల్ ఫోన్ దొంగతన కేసులపై దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. సిసిఎస్ బృందం, సిసిటివి ఫుటేజ్, టెక్నికల్ ఆధారాలను విశ్లేషించి నిందితుల కదలికలను మొదటగా గుర్తించారు. ఈ క్రమంలో సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజం బయటపడినట్లు సిఐ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా డోన్ మండలంకు చెందిన కె.రవి అలియాస్ గౌరిని అదుపులోకి తీసుకుని విచారించాము. విచారణలో నిందితుడితో పాటు మరో ఐదుగురు నిందితులు, ముగ్గురు మైనర్ బాలుర సహాయంతో వికారాబాద్ పోలీస్ స్టేషన్, బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలలోని జిల్లాలోని రద్దీ ప్రాంతాలలో సెల్ ఫోన్లు దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ ముఠా సభ్యులు ఆటోలు, బైక్‌లపై తిరుగుతూ, రద్దీ మార్కెట్‌లలో ఖరీదైన సెల్ ఫోన్‌లను లక్ష్యంగా చేసుకుని, ప్రజలు కూరగాయలు కొనుగోలు చేస్తూ అప్రమత్తంగా ఉన్న సమయంలో మైనర్ బాలురతో దొంగతనాలు చేయించే వారు. అనంతరం సెల్‌ఫోన్‌లను వెంటనే ముఠా సభ్యులమధ్య మార్చు కుంటూ ఆధారాలు లేకుండా చేసేవారని సిఐ తెలిపారు. సిసిఎస్, వికారాబాద్ పోలీసులు నిందితులు అద్దెకు తీసుకున్న నివాస ప్రాంతంలో సోదాలు నిర్వహించగా, మొత్తం 25 సెల్ ఫోన్‌లు లభించాయి. ఈ సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ బల్వంత్‌రాయ్ తెలిపారు. ఇట్టి కేసులో నిందితుడు కే.రవి అలియాస్ గౌరి తో పాటు బి.మహేష్, ఆకుల కార్తీక్, వడ్డె మురళి, వడ్డె వెంకటేష్, సంపంగి తిరుపతిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించ నున్నట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ సీఐ రఘుకుమార్, సీసీఎస్ ఎస్ఐ రమేష్, కానిస్టేబుళ్ళు రాజు, రామకృష్ణ, రవీందర్, మునిరాజ్, తదితరులు ఉన్నారు.



విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సిసిఎస్ సిఐ బల్వంత్‌రాయ్

## ఎంఎ ఖలీల్‌కు ఆచారి పరామర్శ

**ఆమనగల్లు,మార్చి27, ప్రభాతవార్త:** ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకు డు ఎంఎ ఖలీల్ కాలుకు గాయంతో బాధపడు తున్నాడు. జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు, బిజేపి రాష్ట్ర సీనియర్ నాయ కుడు తల్లోజు ఆచారి శుక్రవారం ఆయనను పరామర్శించారు. ఖలీల్ నివాసానికి చేరుకుని అతని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆచారి వెంట బిజేపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



ఖలీల్‌ను పరామర్శిస్తున్న తల్లోజు ఆచారి

## అవురుపల్లిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**మాడ్గుల,మార్చి 27,ప్రభాతవార్త:** మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గ్రామం వద్ద ఉన్న ఎండిపోయిన కాలువలో సుమారు 50 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు.మృతదేహం కుళ్లిపోయి ఉండటంతో, కొన్ని రోజుల క్రితమే మరణించి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే మాడ్గుల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ వేణుగోపాల్ తెలిపారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉండగా, పోలీసులు పరిసర ప్రాంతాల్లో విచారణ చేపట్టారు.

## మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడం టీచర్లకే సాధ్యం

**కొడంగల్,మార్చి 27,ప్రభాతవార్త:** మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడం ఉపాద్యాయులకే సాధ్యమని మున్సిపల్ వైస్‌చైర్మేన్ శంకర్‌నాయక్ అన్నారు.ఇటీవల వెలువడిన గురుకుల పాఠశాల ఫలితాల్లో మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు పాత కొడంగల్ తండా ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 11 మంది విద్యార్దులు గురుకుల పరీక్షలు రాయగా అందులో 10 మంది విద్యార్దులు ఎంపిక కావడం అభినందనీయ మన్నారు. అందుకు పాఠశాల విద్యార్దులను అయన అభినందించారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు రమేష్‌నాయక్,ఉపాద్యాయులు శివ విద్యార్దులకు మెరుగైన విద్యను అందించడం వల్లనే 10 మంది విద్యార్దులు మంచి ఫలితాలు సాధిరచడం తండాకే గర్వకారణమన్నారు. వైద్యం అందగా పాడి ఆవు మృతి



గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్దులను అబినందిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడ్ని సన్మానించిన నాయకులు**

**నందిగామ మార్చి 27, ప్రభాతవార్త:** షాద్నగర్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గెలుపొందిన సీనియర్ న్యాయవాది, నిరుపేదల పెన్నిధి, బి జగన్మోహన్ రెడ్డిని నందిగామ గ్రామానికి బిఆర్ఎస్ నాయకుడు తుప్పుడు కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు భగవంతుని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ ఎర్రగారి జగన్, కోర్ల గోపాల్ తదితరులు ఉన్నారు.



బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా నియమితులైన జగన్ మోహన్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

## వేసవిలో దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రాలు




చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, మార్చి 27, ప్రభాతవార్త:** వేసవికాలంలో బాటసారుల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం చేస్తాయని మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్‌కేసర్ డివిజన్ పరిధిలో శుక్రవారం ఆయన పలుచోట్ల చలివేంద్రాలను ప్రారంభించారు. మన అక్షయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తా, బొక్కోనిగూడ చౌరస్తా, ఘట్‌కేసర్ సర్కిల్ కార్యాలయం వద్ద, అంబేద్కర్ చౌరస్తా, బస్‌టెర్మినల్, కొండాపూర్ రోడ్డు స్వామి వివేకానందచౌరస్తా, ఓఆర్ఆర్ జంక్షన్ యంనంపేట్ రోడ్డు, పాపన్న చౌరస్తా కార్మికుల అడ్డాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. డానో వద్ద సర్దార్‌పాపన్న విగ్రహం వద్ద లాల్‌బహూదూర్ స్మారక యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే మల్లారెడ్డి రిబ్బిన్ కత్తిరించి త్రాగునీటిని అందించి ప్రారంభించారు. వేసవిలో బాటసారులు, వాహనదారులు, కార్మికులు, విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు దాతలు చలివేంద్రాలు అందుబాటులోకి తేవడం అభినందనీయమని మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా బీఆర్ఎస్‌పార్టీ నాయకులు బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యే మల్లారెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రేతపై కేసు

**ఘట్‌కేసర్, మార్చి 27, ప్రభాతవార్త:** అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ షేక్‌హీనా తెలిపారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ అంకుశాపూర్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో ఘట్‌కేసర్ పోలీసులు తనిఖీ జరిపారు. చీమల మల్లమ్మ (50) శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటలకు తన ఇంట్లో మదనయం నిల్వ చేసి అమ్ముతుండగా పోలీసులు పట్టుకున్నారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ షేక్‌హీనా తెలిపారు.

## పద్మశాలి టౌన్షిప్ లో వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

**జవహర్ నగర్, మార్చి 27, ప్రభాతవార్త:**

శ్రీరామనవమి సందర్భంగా పద్మశాలి టౌన్షిప్‌లోని శివ మార్కండేయ దేవాలయ సముదాయంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పద్మశాలి టౌన్షిప్ గ్రూప్ ఆఫ్ టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ శ్రీ సీత రామాంజనేయులు దంపతులు మరియు సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నక్షత్ర నాట్యమండలి బాలికల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నృత్యం చేసిన బాలికలకు ట్రస్ట్ తరఫున బహుమతులు అందజేశారు.కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు అతిథి సత్కారం, భోజన ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అందరికీ ట్రస్ట్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.







కడ్తాల్, సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



మంబాపూర్‌లో సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



రాములవారి కళ్యాణంలో పాల్గొన్న భక్తులు.



పోచారం డివిజన్‌లో మంగళసూత్రం భక్తులకు చూపుతున్న మాజీ సర్పంచ్ దంపతులు రమాదేవి రాములు గౌడ్.



జిల్లెడు చౌదరిగూడలో



సీతరాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



అన్నోజిగూడలో కల్యాణోత్సవ వేడుకలలో పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్



శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న నాయకులు ,భక్తులు



శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు



సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



పూడూరు మండలం సోమన్‌గుర్తి రామతీర్థంలో జరిగిన సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న భక్తులు



పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతాల్‌లో విద్యార్థులకు మెమెంటోలు అందజేస్తున్న రాష్ట్రరెడ్డి సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి,సర్పంచ్ జానకి తదితరులు



లక్ష్మాపూర్‌లో శ్రీరాములగుట్ట ఆలయంలో జరిగిన శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి, పలువురు కౌన్సిలర్లు,నాయకుల,భక్తుల దృశ్యం



అలియాబాద్ గ్రామంలోని శ్రీహనుమాన్ దేవాలయంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవానికి శ్రీసీతారాముల ఉత్సవ విగ్రహాలను తెస్తున్న అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి,పాల్గొన్న వైస్‌చైర్మన్ కె.మాలతిమాదవరెడ్డి,కౌన్సిలర్ ఎం.సుధాకర్‌రెడ్డి,నిర్వాహకులు



అంతాయిపల్లిలోని బిట్స్ శ్రీహనుమాన్ దేవాలయంలో జరిగిన శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, నాయకులు ఎస్.వేణుగోపాల్‌రెడ్డి,ఎస్.మధుసూదన్‌రెడ్డి, తదితరుల దృశ్యం

# అంతా రామమయం

## నవమి వేడుకలకు పోటెత్తిన భక్త జనం

సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కడ్తాల్, మార్చి 27, ప్రభాత వార్త:** కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో మైసమ్మ దేవత శివ రామాలయాలలో కొలువై ఉన్న కోదండ రామచంద్రస్వామి వారి కళ్యాణం మహోత్సవం భక్తుల శ్రీరామ నామ ధ్వనులు మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఉత్సవాలలో పాలొన్నారు. ప్రతి ఏటా శ్రీరామనవమిని పురస్కరించుకొని నిర్వహించే సీతారాముల కళ్యాణోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య భక్తజనుల శ్రీరామ నామ జపం మధ్య అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శివాలయం రామాలయాలలో కళ్యాణోత్సవం కోసం ఏర్పాటుచేసిన మండప వేదిక చలువ పందిళ్ళు, పచ్చటి మామిడితోరనాలతో తమల, పత్ర ,పుష్పాలతో చూడముచ్చటగా రమణీయంగా ఆలయాన్ని అలంకరించారు.

**శ్రీరామ నవమి సందర్భంగా పండుగ వాతావరణం**

**పెద్దేముల్, మార్చి 27, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో శుక్రవారం సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని ఆలయానికి రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. సీతారాముల కళ్యాణం వేదపండితుల, వేదమంత్రాల మధ్య అంగరంగ వైభవంగా అశేష జనవాహిని సమక్షంలో జరిగింది.గ్రామ ప్రజలు పెద్దఎత్తున హాజరై సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీరాముని దివ్య కరుణా కటాక్షాలతో ప్రజలందరికి ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని కోరుకున్నారు.కళ్యాణం అనంతరం నిర్వహించిన అన్నదానంలో గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా మంబాపూర్, జనగాం, తట్టెపల్లి, పెద్దేముల్ తదితర గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది.

**శ్రీరాముడు ధర్మానికి ప్రతీక**

**మోమిన్‌పేట్, మార్చి 27, ప్రభాతవార్త:** మోమిన్‌పేట్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో శుక్రవారం శ్రీరామనవమిని పురస్కరించుకొని రాములోరి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పిరమిడ్ స్పిర్చువల్ సొసైటి ధ్యాన ప్రచార కార్యదర్శులు బంగ్లా ఆంజనేయరెడ్డి, బాలకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడు ధర్మానికి ప్రతీక, సహనానికి ఆదర్శప్రాయుడని అన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా మండల పరిధిలోని రాంనాథ్‌గుడుపల్లి, మల్లారెడ్డిగూడ, గోవిందాపూర్, రావులపల్లి, చంద్రాయన్‌పల్లి గ్రామాలలో శ్రీరాముడి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని ధ్యానంపై అవగాహన కల్పిస్తూ ధర్మమేవ జయతే, అని రామునిజీవితం తెలియజేసిందని వారు అన్నారు. శ్రీరామచంద్రుడు, లక్ష్మణుడు బాల్యదశలో వశిష్టుడి దగ్గర ధ్యానం నేర్చుకోవడం వల్ల చిన్ననాటి నుంచి అన్నింటిని భరించే ఆత్మశక్తిని పొందారని వారు తెలిపారు. చంచలమైన మనసును నిగ్రహించుకోవాలని సీతమ్మ ఉదంతం తెలియజేసిందని,ఆంజనేయుడు శక్తికి ప్రతీక అని రామాయణం నిరూపించిందని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానం చేస్తే ఓర్పు సహనం స్థితప్రజ్ఞత అలవడతాయని, అంతే కాకుండా జీవితంలో ఆరోగ్యవంతమైన, ఆనంద వంతమైన జీవితం గడపగలుగుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు గుండం శైలజ, సుభద్ర, శోభిత, పద్మమ్మ, వెంకటేష్, ఆయా గ్రామాల భక్తులు, మహిళలు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**పోచారం డివిజన్‌లో**

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 27, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా కన్నుల పండుగగా జరిగాయి. పోచారం డివిజన్ పరిధిలోని చౌదరిగూడ రామాలయం వద్ద సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు మాజీ సర్పంచ్ దంపతులు బైరు రమాదేవిరాములు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కల్యాణోత్సవాన్ని తిలకించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరు లక్ష్మణ్‌గౌడ్, కుర్రి మహేందర్ గౌడ్, బైరు విఘ్నేష్ గౌడ్, నక్క నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. పోచారం పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్‌గూడలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గొంగళ్ల బాలేశ్ కురుమ ఆధ్వర్యంలో, యంనంపేట్ భూనీళా సమేత రంగనాయక స్వామి ఆలయంలో, నారపల్లి రామాలయంలో, రాజీవ్ గృహకల్ప కాలనీలో, కొర్రెములలో, చౌదరిగూడ ఆంజనేయ స్వామి ఆలయంలో, సంస్కృతి టౌన్‌షిప్‌లో, పోచారం స్పటికలింగేశ్వరాలయంలో సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని తిలకించిన భక్తులు ఆయా కల్యాణ మండపాల వద్ద నిర్వహకులు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బి. రాజేశ్వర్‌రెడ్డి, జితేందర్ నాయక్, కేఎం. రెడి తదితరులు పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడలో..**

**జిల్లెడు చౌదరిగూడ,కొందుర్గు, మార్చి 27,(ప్రభాతవార్త):** సీతారాముల కళ్యాణం మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వ హించారు. శుక్రవారం శ్రీరామనవమి పురస్కరించుకుని కొందుర్గు, జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రలాలతో పాటు పలు గ్రామాల్లోని దేవాలయాల ముందు పచ్చని పందిల్లు వేసి అందులో కళ్యాణమంటపాలలో ముస్తాబు చేసిన వేదికలపై సీతారాముల కళ్యాణం అర్చకుల వేదమంత్రాలతో యుక్తంగా,భాజా భజంత్రీల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని దేవాలయాలను పచ్చని తోరణాలతో, రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. తెల్లవారుజామున ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో శ్రీరామ నమః స్మరణతో మారుమరోగాయి. ఈ ఉత్సవాలలో అన్ని గ్రామాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా శోభయాత్ర నిర్వహిం చారు. శోభయాత్రలో భజన భక్తులు పాటలు పాడుతూ భజన చేశారు. యువకులు ఆనందోత్సాహాల మధ్య నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచులు, అర్చకులు మహిళలు యువకులు,మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### శ్రీరాముని దివ్యఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**కాంగ్రెస్ నాయకుడు బాలగోని వెంకటేశ్ గౌడ్**

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 27, ప్రభాత వార్త:** శ్రీరాముని దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ టిపిసిసి అధికార ప్రతినిధి బాలగోని వెంకటేశ్ గౌడ్ అన్నారు. పోచారం డివిజన్ అన్నోజిగూడ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు జరిగాయి. మాజీ మున్సిపల్ కౌన్సిలర్, టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి అయిన బాలగోని వెంకటేశ్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్ పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు. డిసిసి అధ్యక్షుడితో పాటు పోచారం డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సుమన్ గౌడ్,విక్రమ్ ముదిరాజ్, రాజా నాయక్, మాజీ సర్పంచ్ చిన్న నర్సింహులు గౌడ్, నానావత్ బిక్కునాయక్, రాధారం శ్రీశైలం, పెద్ద శంకర్ గౌడ్, చిన్న శంకర్ గౌడ్, పెంటయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. భక్తులకు బాలగోని బాల్‌రాజ్ గౌడ్ అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.

**వాడవాడలా ఆధ్యాత్మిక వాతావరణం**

**కొత్తూరు మార్చి27,ప్రభాతవార్త :** శ్రీరామ నవమి సందర్భంగా కొత్తూరు మున్సిపల్ మరియు మండల పరిధిలోని ప్రతి వాడవాడలో పండుగ వాతావరణం నెలకొల్పింది. కొత్తూరు మున్సిపల్ పరిధిలోని శివ మారుతి దేవాలయంలో వేద పండితులు నాగరాజ్ శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు. తిమ్మాపూర్ రైల్వే స్టేషన్‌లొ శ్రీరామనవమి సందర్భంగా భక్తి పారవశ్యం నెలకొంది. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్ గారి సహకారంతో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షి ంచారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కళ్యాణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత మధురంగా మార్చింది. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్ మాట్లాడుతూ, శ్రీరామనవమి వంటి పర్వదినాలు సమాజంలో ఐక్యతను, సాంప్రదాయ విలువలను పెంపొందిస్తాయి. ఇలాంటి కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంచడమే కాకుండా, యువతలో సంస్కృతి పట్ల అవగాహనను పెంపొందిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్దలు నాగరాజు చారి, సోమ్లా నాయక్, శ్రీనివాస్ రెడ్డి, బండి కృష్ణ, విష్ణు చారి, మహేందర్, గణేష్, కృష్ణ, సురేష్, హరికృష్ణ, సుధాకర్, రమేష్, రాజు, శేఖర్, శంకరయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, డాక్టర్ రాజు, వన్నాడ శివ శంకర్ గౌడ్, శ్రీనివాస్, మరియు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**– హిందూ ముస్లిం భాయ్ భాయ్**

**కేశంపేట, మార్చి 27, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని గ్రామాలలో హనుమాన్ దేవాలయం ప్రాంగణాలలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలను ఆయా గ్రామాలకు చెందిన సర్పంచుల, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సీతారాములను వేదమంత్రోత్సవాల మధ్య గ్రామలలో ఊరేగిస్తూ భక్తి పరవశంతో ఆనందోత్సవాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. సీతారాముల కల్యాణం అనంతరం భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్న వితరణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.శ్రీరామనవమి పర్వదినం శుభ సందర్భంగా కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో ముస్లిం సోదరులు హనుమాన్ దేవాలయానికి చేరుకుని శ్రీరామనవమి ఉత్సవ వేడుకల్లో పాల్గొని శ్రీరాముని భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో హిందువుల వేడుకలకు ముస్లింలు రారు అనే పద్ధతికి స్వస్తి పలికినట్లయింది. మతాలు వేరైనా దేవుడు ఒక్కడే అనే సారాంశం నేడు ప్రస్ఫుటమవుతుంది. ఈ సందర్భంగా శ్రీరామనవమి వేడుకలను అందరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, ప్రశాంత వాతావరణంలో నవమి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ ఆతిథ్యాన్ని స్వీకరించారు. తదనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేదురువల్లి భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ అమీర్ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**అమ్మపల్లి సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో**

**రంగారెడ్డి అర్బన్ మార్చి27,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో వెలసిన చారిత్రాత్మక అమ్మపల్లి సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,శంషాబాద్ డిసిపి యోగేష్ గౌతమ్ అతిథిగా హాజరైయ్యారు.ఆలయ మర్యాదల ప్రకారం అర్చకులు ఎమ్మెల్యేకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వ్యక్తిగతంగా స్వామివారికి, అమ్మవారికి ఎమ్మెల్యే పట్టువస్త్రాలు ,తలంబ్రాలను సమర్పించారు.అనంతరం జరిగిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు.లోకకళ్యాణం కోసం జరిగిన ఈ వేడుకలలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు.పూజ కార్యక్రమాల అనంతరం వేదపండితులు ఎమ్మెల్యేకి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు,సర్పంచ్‌లు,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

### పూడూరు మండలంలో ..

**పూడూరు, మార్చి 27, ప్రభాతవార్త :** శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగాయి.మండలం పరిధిలోని సోమన్‌గుర్తి రామతీర్థంలో సర్పంచ్ నర్సింలు,ఆలయ ధర్మకర్త గోపాల్‌ల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం చూడముచ్చటగా జరిగింది.ఈ సందర్భంగా గురు వారం రాత్రి హనుమాన్ దేవాలయం నుండి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.మండలం పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో సీతా రాముల కళ్యాణం సందర్భంగా స్వామివారికి రాష్ట్రరెడ్డి సంఘం అధ్యక్షుడు బద్దూరి వెంకటేశ్వరరెడ్డి,గోవర్ధన్‌రెడ్డిలు పట్టు వస్త్రాలను సమర్పించారు.అనంతరం పాఠశాల విద్యార్థులచే కళారూపాలు ప్రదర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జానకీసుభాష్ విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు.పూడూరు శ్రీసాయి మందిరంలో డాక్టర్.ఎ.ఎస్ నారాయణ,రామలక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది.కడ్మూరు గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా భక్తులు సీతారాముల విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు.మండలంలోని చెన్‌గోముల్,అంగడి చిట్టంపల్లి గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారికి పూజలు చేశారు.ఈ కార్యక్రమాల్లో వివిధ గ్రామాలకు చెందిన భజన మండలీలు హాజరై భజన కార్యక్రమాలు చేపట్టారు. వేదపండితులు, ఆలయాల అర్చకులు కార్యక్రమాలకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.దీంతో ఉదయం నుండి సాయంత్రం వరకు ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో శ్రీరామ జయరామ జయజయ రామ నామస్మరణతో మార్మోగాయి.

**శ్రీరామనామ స్మరణతో భక్తి పాటలతో**

**మారుమోగిన ఆలయాలు..భక్తులతో కిటకిట**

**శామీర్‌పేట, మార్చి 27, ప్రభాతవార్త:** శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఆలయాల్లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు అంగరంగవైభవంగా ఘనంగా జరిగాయి. శుక్రవారం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాలు ఘనంగా కన్నుల పండుగగా జరిగాయి. ఆలయాలు అన్ని కూడ పచ్చటి తోరణాలతో, పూలతో అలంకరణలు, విద్యుత్ దీపాలతో భక్తులను ఆకట్టుకున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా రామాలయాలు, హనుమాన్ ఆలయాలు, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు, శివాలయాలు,శ్రీవీరభద్రస్వామి ఆలయాలు అన్నీకూడ భక్తులతో కిటకిటలాడాయి. శ్రీరామనామస్మరణతో భక్తిపాటలతో మారుమ్రోగాయి. శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్, తూంకుంట, అంతాయిపల్లి బిట్స్ కాలనీ, పోతాయిపల్లి, శామీర్‌పేట, ఉప్పరిపల్లి, బాబగూడ, బొమ్మరాసిపేట్, అదే విధంగ అలియాబాద్ మున్సిపాల్టీ పరిధిలో ఉన్న అలియాబాద్, మజీద్‌పూర్, తుర్కపల్లి, యాడారం, మురారిపల్లి, లాల్‌గడిమలక్‌పేట్ గ్రామాల్లోని ఆలయాల్లో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. అదే విధంగా మూడుచింతలపల్లి మున్సిపాల్టీ(మండలం)లోని లక్ష్మాపూర్, మూడుచింతలపల్లి, ఉద్దెమర్రి, అద్రాస్‌పల్లి,కేశ్వాపూర్, కేశవరం, నాగిశెట్టిపల్లి, నారాయణపూర్, అనంతారం, కొల్తూర్, జగ్గంగూడ,సంపన్‌బోల్ శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాల్లో ప్రజా ప్రతినిధులు,నాయకులు, భక్తులు పాల్గొన్నారు. శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్‌లోని రామాలయం, అంతాయిపల్లి బిట్స్ హనుమాన్ ఆలయంలో జరిగిన కల్యాణోత్సవాల్లో డిసిసి అధ్యక్షులు టి.వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి,ఆలయ చైర్మన్ పి.లక్ష్మినారాయణ,మాజీ చైర్మన్ డి.గోపాల్‌రెడ్డి, బిట్స్‌హనుమాన్ ఆలయం వద్ద ఎస్.వేణుగోపాల్‌రెడ్డి, ఎస్.మధుసూదన్‌రెడ్డిలు, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, పలువురు నాయకులు,భక్తులు పాల్గొన్నారు. అలియాబాద్ మున్సిపాల్టీ కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో జరిగిన శ్రీసీతారాముల కల్యాణోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీషకృష్ణారెడ్డి దంపతులు పాల్గొని కల్యాణోత్సవంకు ఆ శ్రీవిగ్రహాల ఉత్సవమూర్తులను హనుమాన్ ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకవచ్చారు. ఆ తరువాత మున్సిపల్‌లోని వివిధ గ్రామాల్లో జరిగిన శ్రీరామనవమి సీతారాముల కల్యాణోత్సవాలు వారు పాల్గొన్నారు. ఆమెతో పాటు వైస్‌చైర్మన్ కె.మాలతిమాదవరెడ్డి, కౌన్సిలర్లు ఎం.సుధాకర్‌రెడ్డి, కైర గణేశ్, ఎస్.జశ్వంత్‌రెడ్డి, ఎస్.వనజఅశోక్‌రెడ్డి, మౌనిక మరి కొందరు మున్సిపల్ కౌన్సిలర్లు, ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, నాయకులు, భక్తులు కూడ పాల్గొన్నారు. మూడుచింతలపల్లి మున్సిపాల్టీలోని లక్ష్మాపూర్ శ్రీరాములగుట్ట వద్ద జరిగిన శ్రీసీతారాముల కల్యాణోత్సవంలో మున్సిపల్ చైర్మన్ జాము రవి పాల్గొన్నారు. ఆయనతో పాటు డిసిఎంఎస్ మాజీ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, కౌన్సిలర్లు కె.వాణివైద్యనాథ్, చిన్నలచ్చ సరితశ్రీనివాస్‌గౌడ్‌లు, నవీన్, అజయ్, మరి కొందరు కౌన్సిలర్లు, నాయకులు వి.మురళీగౌడ్, పి.నాగరాజు,కృపాకర్‌రెడ్డి ,శ్రీనివాస్‌రెడ్డి, పలువురు గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు. ఆ ఆలయ కమిటీ చైర్మన్ చిత్తయ్యగౌడ్, కార్యదర్శి పవన్, కమిటీ వారు, భక్తులు పాల్గొన్నారు. మూడుచింతలపల్లిలోని రామాలయంలోనూ శ్రీసీతారామ కల్యాణోత్సవం జరిగింది.

### ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న ఈర్లపల్లి

**దౌల్తాబాద్,మార్చి 27,ప్రభాతవార్త:**

కొడంగల్ నియోజకవర్గంలో దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో వెలసిన ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఉదయం నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

**ఘనంగా ఉత్సవ కార్యక్రమాలు**

ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర శర్మ పర్యవేక్షణలో ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ,ఆలయ ధర్మకర్త గౌడంపల్లి విజయ్‌కుమార్ విజయలక్ష్మి దంపతులు,కృష్ణారెడ్డి సునీత దంపతులు,రాజు పూజ దంపతులు పాల్గొన్నారు.స్వామివారికి శాస్త్రోక్తంగా కుంభాభిషేకం నిర్వహించి,అనంతరం సీతారాముల కళ్యాణ మహోత్సవం కనులపండుగగా జరిపించారు.అనంతరం ఈర్లపల్లి వాస్తవ్యులు గౌడంపల్లి కృష్ణవేణి–నారాయణ,వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**వైభవంగా స్వామివారి ఊరేగింపు**

సాయంత్రం వేళ శ్రీ సీతారామస్వామి వారిని పల్లకిలో సుందరంగా అలంకరించి,గ్రామ వీధుల్లో వైభవంగా ఊరెగింపు నిర్వహించారు.భజన బృందాల కీర్తనలు,డిజె భక్తి పాటల చప్పుళ్లతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం ఉప్పొంగింది.ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో గ్రామ సర్పంచ్ బి.పద్మవెంకట్‌రాములు,ఉప సర్పంచ్ శ్రీనివాస్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు.భజన మండలి సభ్యులు,మహిళలు,యువకులు,ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దంపతులు



దేవరయాంజాల్‌లోని శ్రీరామాలయం వద్ద శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న డిసిసి వ్రజేశ్‌యాదవ్, జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, చైర్మన్ పి.లక్ష్మినారాయణ తదితరుల దృశ్యం